# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ



| సంపుటి 5, సంచిక 9 | ఆగష్టు, 2025 | పుటలు 24 |
|---|---|---|


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6 | బహిరంగ వేదిక |
| 7-9 | ఆలంబన క్షేత్రం |
| 10-13 | ఆంధ్ర ప్రదేశ్ |
| 14 | తెలంగాణ |
| 14 | ఒడిశా |
| 14 | ఛత్తీస్గఢ్ |
| 14 | మధ్య ప్రదేశ్ |
| 15 | కలం స్నేహితులు |
| 16 | వ్యవస్థాపక సీమ |
| 16-17 | ప్రతిభాస్థలి |
| 18 | వివాహ వేదిక |
| 19 | ఆరోగ్యమస్తు |
| 19 | భువన కరణం |
| 20-21 | ఐక్యవేదిక విశేషాలు |
| 22-24 | కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. |


## లేఖ యాన్యువల్ అవార్డ్స్ 2025 ... గమనించవలసిన కొన్ని విషయాలు

మీకు తెలిసే ఉంటుంది, లేఖ యాన్యువల్ అవార్డ్స్ 2025 నామినేషన్ల విండో ఇప్పుడు తెరిచి ఉంది . ఇక్కడ ఇవ్వబడిన గ్రాఫిక్ 02-08-2025 అర్ధరాత్రి నాటికి వచ్చిన నామినేషన్ల గణాంకాలను చూపిస్తుంది.




| Category | Total | Nominated By | | Received Via | | |
|---|---|---|---|---|---|---|
| | | Self | Others | App | WhatsApp | Email |
| Lekha Seva Ratna | 27 | 8 | 19 | 25 | 2 | 0 |
| Lekha Seva Dal | 7 | 3 | 4 | 7 | 0 | 0 |
| Lekha Sahitya Ratna | 19 | 6 | 13 | 19 | 0 | 0 |
| Lekha Vaanijya Ratna | 4 | 1 | 3 | 4 | 0 | 0 |
| Lekha Kalaa Ratna | 7 | 4 | 3 | 6 | 1 | 0 |
| Lekha Baala Kalaa Ratna | 2 | 0 | 2 | 2 | 0 | 0 |
| Lekha Khel Ratna | 2 | 0 | 2 | 2 | 0 | 0 |
| Lekha Pragyna Ratna | 2 | 0 | 2 | 2 | 0 | 0 |
| Lekha Bala Pragyna Ratna | 10 | 0 | 10 | 10 | 0 | 0 |
| Lekha Udyoga Ratna | 11 | 4 | 7 | 11 | 0 | 0 |
| Lekha Digital Prachara Ratna | 6 | 3 | 3 | 6 | 0 | 0 |
| Total | 97 | 29 | 68 | 94 | 3 | 0 |

అవార్డు విభాగాలు మరియు నామినేషన్లను ఎలా సమర్పించాలో మరింత సమాచారం కోసం పేజీ 20 చూడండి.

కానీ మీరు గమనించవలసిన కొన్ని విషయాలు ఇక్కడ ప్రస్తావించుదాం.

గత సంవత్సరం, అర్హులైన చాలా మందిని అవార్డులకు పరిగణించలేదని కొంతమంది నుంచి ఫిర్యాదులు వచ్చాయి. కానీ వారి మనసులో ఉన్నవారికి వారు నామినేషన్లు దాఖలు చేశారా అని మేము అడిగినప్పుడు, సమాధానం లేదనే వచ్చింది! కాబట్టి, దయచేసి గమనించండి:

అవార్డుకు పరిగణించ బడాలంటే **నామినేషన్ దాఖలు తప్పనిసరి.**

అలాగే, తమకు ఎలాగైనా అవార్డు వచ్చేలా చూడాలని మా బృందంలోని వారిని ప్రభావితం చేయడానికి ప్రయత్నించే కొంతమంది ఉన్నారు. అటువంటి వారు అర్థం చేసుకోవలసినదేమిటంటే, నామినేషన్ మూల్యాంకనం ప్రతి కేటగిరీకి నియమించబడిన న్యాయమూర్తుల ప్యానెల్ ద్వారా జరుగుతుందని. విజేతలను గుర్తించడంలో లేఖ లేదా ఐక్యవేదికకు పెద్దగా లేదా ఎటువంటి పాత్ర ఉండదు. కాబట్టి, దయచేసి గమనించండి:



**అవార్డుల కోసం లాబీయింగ్ పనిచేయదు!!!**

## A Few Disclaimers


This newsletter is published by Sistakaranam Ikya Vedika digital team, a voluntary group from the Sistakaranam Community. Being published by a voluntary group, it has no affiliation to any other association and, in fact, attempts to bring you updates from all associations & groups of our community.

One aspect about this newsletter, which we are still figuring out, is the statutory need for registering it. Our initial assessment is that this newsletter may not need any registration, mainly due to 4 reasons: (1) It's a digital magazine, for which currently no government regulations exist, (2) It's not a printed magazine, which requires approval of RNI (Registrar of Newspapers for India) , (3) It's not a commercial venture, but a collaborative voluntary effort from members of our community and (4) It's for private circulation only, meaning that it is meant only for members of the Sistakaranam community. However, we are open for advice in this matter, and reiterate that we shall abide by any statutory requirements, once the same is clear.

As for the content in the newsletter, including advertisements, it is all sourced either through contributions from members of the community, or from resources that are in the public domain, including news media and social media (such as Facebook & WhatsApp), without any financial consideration to anyone. If you have any reservations about the content, please reach out to Ikya Vedika digital team (details in the last page).


SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## రాజకీయ రంగంలో శిష్టకరణాలు



1) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షుడు అక్కుమహంతి రాజా గారిని మచిలీపట్నంలోని వారి నివాస గృహం వద్ద ది 12/07/25 న పెడన నియోజక వర్గ శాసన సభ్యులు గౌ శ్రీ కాగిత కృష్ణప్రసాద్ గారు పరామర్శించి మాతృమూర్తి చిత్ర పటానికి పూల మాల వేసి సద్గతులు ప్రాప్తి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలుపుతూ ప్రగాఢ సానుభూతి తెలిపినారు.

ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ గారితో పాటు బంధువులు శ్రీనివాస్ వీణం మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణం కార్యదర్శి మానాపురం గౌరీ శంకర్, మీడియా కన్వీనర్ దదిరావు వర ప్రసాద్ రావు, పివిటి రమణారావు, మరియు కుటుంబ సభ్యులు బంధువులు అభిమానులు పాల్గొన్నారు.



2) పెడన పట్టణం రెండు మరియు మూడు వార్డులలో పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య ఆధ్వర్యంలో శ్రీనివాస్ వీణం వారి పర్యవేక్షణలో కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన లో తొలి అడుగు డోర్ టు డోర్ ప్రచారం కొరకు ముఖ్య అతిథిగా పెడన నియోజక వర్గ శాసన సభ్యులు గౌ శ్రీ కాగిత కృష్ణప్రసాద్ గారు మూడవ వార్డులోని ప్రసిద్ధి చెందిన బావన ఋషి దేవాలయము వద్ద అనుముల పూర్ణ వారి అధ్యక్షతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వారికి వేద పండితులు ద్వార పూర్ణ కుంభం స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, దుశ్శాలువతో సత్కరించి వేద ఆశీర్వాదంతో పాటు తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగినది.

అనంతరం ప్రజల వద్దకు ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు ఎమ్మెల్యే వారి దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని రకాల సమస్యలు పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది



3) అనకాపల్లి మాజీ MLA, APUF&ID కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పీలా గోవింద సత్యనారాయణ గారి తో కలిసి బవులవాడ TDP సోషల్ మీడియా కన్వీనర్ మహేంద్ర నాథ్ పట్నాయక్ సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



4) ఆనందపురం మండలం లోడగలవాని పాలెం గ్రామం లో ఉమా నారాయణ ఫౌండేషన్ అద్వర్యం లో ఉచిత మెగా వైద్య దంత శిబిరం మరియు కంటి శిబిరం ఆనందపురం జడ్పీటీసీ *బమ్మిడి ఉమా నారాయణ గారు మరియు టీడీపీ యువనాయకులు బమ్మిడి శ్రీ తారక్ గారి అద్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్,



5) స్వర్గీయ అల్లూరి సీతారామరాజు గారి 128వ జయంతి సందర్బంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్, నాయకులు గాలి రమణ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



6) కొత్త గ బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నిక అయిన శ్రీ PVN మాధవ్ తో శ్రీమతి కూరాడ పావని.





7) కృష్ణా జిల్లా పెనమలూరు నియోజక వర్గం ఉయ్యూరు పట్టణం లో గల అన్ని వార్డులకు టీడీపీ సంస్థాగత ఎన్నికల నిర్వహణలో భాగంగా అధ్యక్ష, కార్యదర్శుల తో కూడిన తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీల నిర్వహణ గురించి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెనమలూరు నియోజవర్గం పరిశీలకులుగా అక్కుమహంతి రాజా ముఖ్య అతిథిగా హాజరై పలు కీలక నిర్ణయాలు తో పాటు సలహాలు సూచనలు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి వివిధ హోదాలలో గల నాయకులు వార్డు అధ్యక్ష కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు



8) భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్ గారికి హార్దిక శుభాకాంక్షలు. - పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు. ఆనందపురం మండలం బిజెపి సీనియర్ నాయకులు. ఆనందపురం మండల.



9) శ్రీ కుప్పిలి ఆదిస్వరూప్ గౌరవనీయులైన హోం మంత్రిని - AP ప్రభుత్వం శ్రీమతి కలిశారు. పాయకరావుపేటలో ఓ ప్రైవేట్ ఫంక్షన్‌లో వంగలపూడి అనిత గారు.

## శిష్టకరణం లేఖ డిజిటల్ మంత్లీ - స్టాండ్ అలోన్ గ్రూప్

ఈ క్రింది లింక్ ను క్లిక్ చేసి, లేఖ గ్రూప్ లో జాయిన్ అవ్వగలరు. మీ విశేషాలు పంపుట కొరకు, లేఖ కార్యక్రమాలు, అవార్డ్స్, ఇతర శిష్టకరణ కార్యక్రమాలు వీక్షించడం కొరకు.

శిష్ట కరణం లేఖ డిజిటల్ మాస పత్రిక శిష్ట కరణాల ప్రతి ఇంటిలో ఒక భాగంగా మారి అధిక ప్రజాదరణ పొందిన విషయం మీ అందరికీ తెలిసినదే. ప్రతి నెల మొదటి ఆదివారం నాడు ఠంచనుగా వెలువడే ఈ పత్రిక చదవని శిష్ట కరణం ఉండడు అంటే అతిశయోక్తి కాదు.

ఈ పత్రిక లో దేశ విదేశాల లోని శిష్ట కరణాల వార్తలు విశేషాలు కథనాలు తో పాటు వివిధ రాష్ట్రాలలోని శిష్ట కరణం వార్తలు కవర్ చేస్తారు.

ఈ పత్రిక ప్రస్తుతం వివిధ శిష్ట కరణం వాట్సాప్ గ్రూప్ లలో పెట్టడం జరుగుతోంది. ఆ గ్రూప్ లలో లేని కొంతమందికి వారి రిక్వెస్ట్ మేరకు వారి పర్సనల్ ఇమెయిల్ కి ఫ్రీ గా పంపడం జరుగుతోంది. అదీ కాకుండా ఫేస్ బుక్ లో శిష్ట కరణం ఐక్య వేదిక గ్రూప్ లో పెట్టడం జరుగుతోంది. అదే కాకుండా skiv.online వెబ్సైట్ లో కూడా పెర్మనెంట్ గా పెట్టడం జరుగుతోంది.

పాఠకులందరికీ చేరడానికి ఇవన్నీ చిత్తశుద్ధి తో పాటిస్తున్నారు లేఖ టీమ్. అదీ పూర్తిగా ఉచితంగా. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

అయితే, గ్రూప్ లలో లేని శిష్ట కరణాలు సభ్యులు కొందరు. మాకు పర్సనల్ గా వాట్సాప్ లో పంపండి అని రిక్వెస్ట్ చేస్తున్నారు.

అలాంటి వారి కోసం శిష్టకరణం లేఖ అనే ప్రత్యేక గ్రూప్ పెడుతున్నాము. ఇంతవరకు ప్రత్యేక శిష్ట కరణం లేఖ ఎక్స్‌క్లూజివ్ వాట్సాప్ గ్రూప్ లేదు. ఈ స్టాండ్ అలోన్, డెడికేటెడ్ గ్రూప్ లో సభ్యులుగా శిష్ట కరణాలు అందరూ చేరవచ్చును. ఈ గ్రూప్ లో ప్రతినెల లేఖ పత్రిక పెట్టడం జరుగుతుంది. ఈ గ్రూప్ లో చేరండి.

ఎటువంటి ఇతర మెసేజ్ లు అనుమతించబడవు. పత్రిక మాత్రమే పెట్టడం జరుగుతుంది.

శిష్ట కరణం లేఖ టీమ్.

4-7-2025

https://chat.whatsapp.com/DrSVQBnQx6y4OLSnITOSrz?mode=r_c

# కీర్తి కిరీటాలు

## జాతీయ నృత్యోత్సవం పోటీల్లో చిన్నారి ఐతిహ్య 2వ స్థానం

విశాఖపట్నంలో జరిగిన 36వ జాతీయ స్థాయి నృత్యోత్సవం పోటీల్లో పాలకొండ పట్టణానికి చెందిన కొండదాడి ఐతిహ్య 2వ స్థానం సాధించింది.

సబ్ జూనియర్ కేటగిరీ విభాగంలో సుమారు 48 మంది చిన్నారులు పాల్గొనగా, ఐతిహ్య 2వ స్థానం సాధించింది. ఈ సందర్భంగా చిన్నారి ఐతిహ్యను పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అభినందిచారు. ఐతిహ్య తల్లిదండ్రులు పాలకొండ జనసేన నాయకులు కొండదాడి రాజేష్ మరియు అనురాధ కృషిని ఈ సందర్భంగా జయకృష్ణ మెచ్చుకున్నారు. మరిన్ని అవార్డులు సాధించి పాలకొండ పేరు నిలబెట్టాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



## నాట్యరవళి కూచిపూడి డాన్స్ పోటీలలో చి. జస్మిత విజయం

13- 7- 2025 నాడు విశాఖపట్నం కళాభారతి లో జరిగిన నాట్యరవళి కూచిపూడి డాన్స్ పోటీలలో మన శిష్ట కరణం చిన్నారి చి. డబ్బీరు జస్మిత (ఆముదాలవలస కు చెందిన శ్రీ డబ్బీరు రామకృష్ణ అమ్మాయి) చక్కని ప్రతిభ కనబరిచి అతిథుల, ఆహూతుల ప్రశంసలందుకుని మూడవ స్థానంలో నిలిచింది. ఈమె కు అభినందనలు.






## జాతీయ ప్రత్యేక సామర్థ్య చెస్ ఛాంపియన్‌షిప్‌లో చి. దీపక్ కు బహుమతి

గాజువాక, విశాఖ పట్టణం నుండి బాలివాడ శ్రీనివాస కుమార్ కుమారుడు చి. బాలివాడ సాయి దీపక్ గారిని, 2025 జులై నెలలో జరిగిన ప్రత్యేక సామర్థ్యాల జాతీయ చెస్ చాంపియన్‌షిప్‌లో బహుమతి గెలిచినందుకు అభినందిద్దాం.

ఈ 5వ జాతీయ ప్రత్యేక సామర్థ్యాల చెస్ చాంపియన్‌షిప్ ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లాలో 2025 జూన్ 24 నుండి 28 వరకు ఫైర్ చెస్ స్కూల్ ఆధ్వర్యంలో, ఫిజికల్ డిజేబిలిటీ ఉన్న చెస్ ఫెడరేషన్ (CFPD) మరియు అఖిల భారత చెస్ ఫెడరేషన్ (AICF) తరపున నిర్వహించబడింది.

ఈ పోటీల విజేతలు 2025 జూలై 21 నుండి 31 వరకు గోవాలో జరిగే 24వ ప్రపంచ IPCA వ్యక్తిగత చెస్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి అర్హులుగా ఉంటారు.

## 'ఈనాడు ' లో శ్రీ భీమారావు - శాస్త్రవేత్తకు ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్

రాజాంమండలం బొద్దాం గ్రామానికి చెందిన శాస్త్రవేత్త రఘుపాత్రుని భీమారావు ప్రతిష్ఠాత్మకమైన ఆసియా, పసిఫిక్ ఇంజినీరింగ్ సంస్థల ఫెడరేషన్ ఫెలోషిప్ కు ఎంపికయ్యారు. ఈయన ఒడిశాలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. సొసైటీ ఫర్ మైనింగ్, మెటలర్జీ అండ్ ఎక్స్ ప్లోరేషన్, యునైటెడ్ స్టేట్స్ సభ్యుడిగా ఎంపికయ్యారు. ఇందులో సీనియర్ కేటగిరీలోఅయిదేళ్ల పాటు వ్యక్తిగత సభ్యుడిగా చేస్తారు. ఈ నెల నుంచి అమల్లోకి వస్తుంది. ఈ మేరకు మలేషియాలోని ఫెడరేషన్ ప్ర తనిధులు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

శ్రీ భీమారావు గారికి ' లేఖ " అభినందనలు.


ఈనాడు
epaper.eenadu.net

తహసీల్దారు కార్యాలయంలో బీఎల్వోలకు శిక్షణ ఇచ్చారు.

**శాస్త్రవేత్తకు ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్**

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం మండలం బొద్దాం గ్రామానికి చెందిన శాస్త్రవేత్త రఘురామపాత్రుని భీమారావు ప్రతిష్ఠాత్మకమైన ఆసియా, పసిఫిక్ ఇంజినీరింగ్ సంస్థల ఫెడరేషన్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. ఈయన ఒడిశాలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. సొసైటీ ఫర్ మైనింగ్, మెటలర్జీ అండ్ ఎక్స్‌ప్లోరేషన్, యునైటెడ్ స్టేట్స్ సభ్యుడిగా ఎంపికయ్యారు. ఇందులో సీనియర్ కేటగిరీలో అయిదేళ్ల పాటు వ్యక్తిగత సభ్యుడిగా చేస్తారు. ఈ నెల నుంచి అమల్లోకి వస్తుంది. ఈ మేరకు మలేషియాలోని ఫెడరేషన్ ప్రతినిధులు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

రఘుపాత్రుని భీమారావు

Date : 12/07/2025 EditionName : ANDHRA PRADESH ( VIZIANAGARAM ) PageNo : 03


Federation of Engineering Institutions of Asia and the Pacific (FEIAP)

c/o FEIAP SECRETARIAT, THE INSTITUTION OF ENGINEERS, MALAYSIA
LOTS 60 & 62, BANGUNAN INGENIEUR, JALAN 52/4, P.O BOX 223 (JALAN SULTAN),
46720 PETALING JAYA, SELANGOR, MALAYSIA

On behalf of FEIAP, we extend our heartfelt congratulations on this well-deserved honor and look forward to your presence, which will add significance to our celebration.

Thank you.

Yours Sincerely,
THE FEDERATION OF ENGINEERING INSTITUTIONS OF ASIA AND THE PACIFIC

Ir. Dr. Tan Yean Chin
Secretary General

## ఆగస్టులో విడుదల కానున్న "మిస్టర్ సోల్జర్"

మన శిష్టకరణం సినీ నిర్మాతలు శ్రీ పీఆర్ఎమ్ పట్నాయక్ గారు (పట్నాయకుని రమణ మూర్తి పట్నాయక్) మరియు శ్రీ యూఎస్ఎన్ పట్నాయక్ గారు (ఉదండరావ్ శివన్నారాయణ పట్నాయక్), పార్వతీపురం నుండి వారి కొత్త తెలుగు సినిమా "మిస్టర్ సోల్జర్" ఆగస్టు 2025లో తెలుగు రాష్ట్రాల్లో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా ట్రైలర్‌ను గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రులు శ్రీ కందుల దుర్గేష్ గారు ఇటీవల విడుదల చేశారు. వారికి హృద్యమైన అభినందనలు మరియు సినిమాకు భారీ విజయం, సూపర్ హిట్ ఆశీస్సులు.

ఈ సినిమా ఆంధ్రప్రదేశ్ మాధవరం గ్రామంలోని సైనికుల జీవితం ఆధారంగా రూపొందినది, అక్కడ ఎక్కువ మంది భారత సైన్యంలో సైనికులుగా సేవలందిస్తున్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సింధూర్ నేపథ్యంతో సైనికులతో కూడిన ఈ కథ సూపర్ హిట్ అవుతుంది.

https://youtu.be/vYl7sfsGHl0?si=i3FWxiGXdC_Dt44d



# కీర్తి కిరీటాలు

## ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శిగా నందివాడ గోపి ఎన్నిక

శమాధురి యాడ్స్ శ్రీ నందివాడ నాని కుమారుడు శ్రీ నందివాడ గోపి ఎగ్జిబిషన్ సొసైటీ కి ఆంధ్రప్రదేశ్ కార్యదర్శిగా ఎన్నికైనందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

శ్రీ నందివాడ నాని ఎన్టీఆర్ జిల్లా శిష్ట కరణం అసోసియేషన్ కి ఉపాధ్యక్షులుగా ఉన్నారు.



## ఉత్తమ హాస్యనటుడు అవార్డుకు ప్రసాద్ బెహారాకు ఓటు వేయండి

మన కుల బంధువు ప్రసాద్ బెహరా, యూట్యూబ్లో సరికొత్త ఒరవడులు సృష్టించి, ఎన్నెన్నో వెబ్ సిరీస్ లు రచించి, నటించి, అన్ని తానై నడిపించి అత్యంత ప్రజాదరణతో, అత్యధిక రేటింగ్ సంపాదించి ముందుకు దూసుకుపోతున్న తరుణంలో, ఆయన నటించి దర్శకత్వం వహించిన 'కమిటీ కుర్రాళ్ళు' అత్యంత ప్రజాదరణ పొందింది అనడంలో నిస్సందేహం. ఇప్పుడు సైమా వారు నిర్వహిస్తున్న ఉత్తమ కమెడియన్ ఎంపికలో ఆయన ముందుండాలంటే దయచేసి కుల బంధువులు, కామెడీ ప్రియులు దిగువ ఇచ్చిన లింకు ప్రెస్ చేసి, ప్రసాద్ గారికి ఓటు వేసి ఆయనకు మీరు ఓటు వేసినట్టు తిరిగి రిప్లై వచ్చేవరకు చేసి, మన ప్రసాద్ బెహరా గారిని సైమా ఉత్తమ కమెడియన్ అవార్డుకు దోహదపడతారని కోరుతున్నాం.




https://www.siima.in/vote


## "మాధురి" లో కార్టూనిస్ట్ శ్రీ నరేష్ పట్నాయక్

అంతర్జాల మాస పత్రిక "మాధురి" లో పేజీ 31 నుండి 41 వరకు ముఖాముఖి లో విశాఖపట్నానికి చెందిన మన శిష్ట కరణం ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ నరేష్ పట్నాయక్ (పట్నాయకుని వెంకట నరసింహ రావు) గారి గురించి వేసారు. చదవగలరు.

వీరి అమ్మాయి చి రఘూన్సీ RBI, Bhubaneswar లో మేనేజర్ గా పనిచేస్తున్నారు.

https://online.fliphtml5.com/idomx/gyrx/


Anu fonts మురళీకృష్ణ గారు వారి అనుఫాంట్స్ clip arts లో 400 పైగా మన నరేష్ గారి బొమ్మలు తీసుకున్నారు.




## "తపస్వి మనోహరం" లో శ్రీ డబ్బీరు ప్రభాకర్

రాయపూర్ వాస్తవ్యులు శ్రీ డబ్బీరు ప్రభాకర్ గారి గురించి ప్రముఖ పత్రిక తపస్వి మనోహరం వీక్లీ లో 11,12,13 మరియు 14 పేజీలలో ప్రచురించారు..వీరికి అభినందనలు తెలియజేద్దాం.

Link: https://thapasvimanoharam.com/weekly-magazines/varapatrika-13-07-2025/



# సంపాదకీయం

## ఒక సగటు శిష్టకరణం ఆవేదన ...

సమస్త శిష్టకరణ కుల బంధువులకు "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి. మన సంఘ ప్రతినిధులు కి సపోర్ట్ చేసేవాళ్లు సినిమా హీరో ల ఫ్యాన్స్ కంటే ఎక్కువ అయిపోయారు. కొన్ని గ్రూపులలో ఒకటే రభస చేసుకుంటున్నారు. నువ్వు ఇది అన్నావంటే నేను ఇది అన్నానని చెప్పేసి ...మళ్లీ డిలీట్ చేసుకోవటాలు ఇలాగ జరుగుతుంది. మన నాయకుడు మీద మనకు అభిమానం ఉండటం లో తప్పులేదు.కానీ ఆది ముదిరి వేరే గ్రూప్ వారిని , నాయకుడిని కించపరచడం మంచి పద్ధతి కాదు. ప్రస్తుతానికి ఏ సంఘం కూడా రిజిస్టర్ అయిన దాఖలాలు లేవు. ఏమైనా కొత్త రిజిస్ట్రేషన్లు అయితేనే అవి శిష్టకరణ కుల సంఘాలుగా ప్రకటించబడతాయి. లేదా మేము ఇలా రిజిస్టర్ లేని సంఘాలు గానే ఉండి ఇలాగా సేవ చేస్తామంటే దానికంటే మించినది ఏది లేదు.. అలాగా ఎవరైతే ఎక్కువగా సేవ చేస్తారో వారినే అత్యధిక శిష్టకరణ కుల బంధువులు గుర్తించి తప్పకుండా వారిని సపోర్ట్ చేస్తారు. కాబట్టి ఏపీలో ఉన్న మూడు శిష్టకరణ సంఘాలు తమ తమ ఉనికిని చాటుకోవడానికి గ్రూపులో కాకుండా కుల సంఘ సేవ చేస్తే గుర్తింపు వచ్చి, నిలబడగలుగుతారు.

అధికార పోరు , హోదాలు గురించి ప్రస్తుతం జరుగుతున్నది ,మాట్లాడే పద్ధతి చూస్తే సగటు శిష్టకరణము బంధు వి కు ఏవగింపు కలుగుతుంది.మన సంఖ్య, మన బలం సమాజంలో, రాజకీయ పార్టీలలో చూపియాల్సిన సమయంలో, రాజకీయపక్షలలో మన అధికారం సంపాదించుకోవాల్సిన సమయంలో, ఇలా మనలో మనం నా సంఘం అని, నా సంఘం అని అధికారం కోసం కులం లోపలే తహతలలాడడం విడిపోవడం అనేది చాలా చాలా దురదృష్టకరం.

ఇంట గెలిచి రచ్చ గెలు అంటారు మరి ఆ రచ్చ మనం ఎప్పుడు గెలుస్తామో తెలియదు. ఎందుకంటే ముందు కులం అనే ఇంటిలో మన మన గుట్టు రట్టు కాకుండా అందరితో కలిసి పోవాల్సిన అవసరం ఉంటుంది వాట్సప్ గ్రూపుల్లో మన కొట్లాటలు లేకుండా ఉండి, శిష్టకరణాలకు ఉపయోగపడే సమాచారము, శిష్టకరణాల అభ్యున్నతికి మన మూడు సంఘ సభ్యులు అందరూ పాటుపడుతారని ఆశిద్దాం.

అలాగే ప్రాంతీయ సంఘాలు గాని , భారత సంఘాలు గాని తమతమ పదవీ కాలం అయిపోగానే ఎన్నికలు జరిపించి . మళ్లీ కొత్త కార్యవర్గం ఎన్నుకొని సజావుగా , కార్యకలాపాలు కొనసాగిస్తూ శిష్టకరణ జాతి అభ్యున్నతికి పాటుపడాల్సిన అవసరం ఉంది . మనమే మార్గదర్శముగా ఉంటె , అందరు మనతో పాటు , మనలని అనుసరించి ఆచరిస్తారు . మన కులం మిగితా కులాల కు ఆ మార్గదర్శత చూపించింది , కానీ ఈ నాడు ??

ప్రస్తుతం ఓబిసి విషయం వెనక మరుగున పడిపోయి, ఈ వాదప్రతివాదాలే ఎక్కువైపోయాయి. ఇపుడిప్పుడే ఇంటర్ అయిన మన విద్యార్థులు ఓబీసీ కోసం తల్లిదండ్రుల వైపు చూస్తూ, అడుగుతున్నారు ఆశగా..వారికి ఏది సమాధానం. అలాగే గత 15 సంవత్సలు పైగా గడిచిపోయింది..ఓబీసీ కొరకు ఎదురుచూస్తూ.

ఇవే భేదాభిప్రాయాలు మన శతజయంతి ఉత్సవాల మీద కూడా పడేటట్టు ఉన్నాయి. అపుడే అది నిజమైన శత జయంతి ఉత్సవాలు అలాగే జరుగుతుంది అని మనస్ఫూర్తిగా ఆశిద్దాం.

ఇకపోతే శిష్టకరణ కీర్తి బావుటు ను ఎగరవేసే శ్రేష్ట శిష్టకరణాల కు, వారిని గుర్తు చేసుకుని వారికి అవార్డు ఇచ్చి మరింత ప్రోత్సాహకరంగా వచ్చే తరాలను అభివృద్ధి కొరకు ముందు బాటలో పయనించడం వరకు లేఖ సంవత్సర అవార్డుల సెలక్షన్ను నామినేషన్ ప్రాసెస్ మొదలైంది. ఇందులో అత్యధిక శిష్టకరణాలు పాల్గొని నామినేషన్ చేసుకోవడమే గాక మిగతా వారిని కూడా నామినేట్ చేసి ప్రోత్సహించగలరు.

దీనివల్ల మనకు కులం లో ప్రాముఖ్యత, మన కుల యువత లో మనం కులం పట్ల సానుకూలత, ఇష్టము గౌరవము పెరుగుతుంది. మన కులం కూడా ఇతర కులాల తో పోల్చుకుంటే తక్కువేమీ కాదు అన్న ఆత్మ గౌరవం పెరుగుతుంది. ఈనెల 10వ తారీఖు వరకు నామినేషన్స్ ఓపెన్ అయి ఉంటాయి.

*జె వి చంద్రబాబు*

ప్రధాన సంపాదకులు, లేఖ

# ముఖాముఖీ

## నాటక రంగంలో మన తార

***గత 50 సంవత్సరాలలో, తెలుగు నాటక రంగంలో, రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 100 నాటక పరిషత్ లు నిర్వహించబడ్డాయి, వాటిలో 116 ఆయనే తీర్పు ఇచ్చారు. తెలుగు నాటక పరిశ్రమలో 13 నాటక పరిషత్ ఆహ్వానించబడిన అతిథిగా ఉండి, అత్యధిక సంఖ్యలో నాటక పరిషత్ లకు న్యాయమూర్తిగా పనిచేసిన ఆయన ఈ రోజు మనతో ఉన్నారు. ఉదాహరణకు భీమవరం పరిషత్తుకు 8సార్లు, వరగాని పరిషత్ కు తొమ్మిది సార్లు, రామవరం పరిషత్ కు ఎనిమిది సార్లు విజయనగరం పరిషత్ కు అయిదు సార్లు న్యాయ నిర్ణీతగా వ్యవహరించడం జరిగింది జర్నలిస్ట్‌గా మరియు థియేటర్ ఆర్టిస్ట్‌గా ఆయన బ్యాలెన్స్ ప్రయాణం ఖచ్చితంగా మన సమాజానికి తెలిసిన ఏకైక వ్యక్తి మానాపురం సత్యనారాయణ గారిని గుర్తు చేస్తుంది. మనం అతనితో మాట్లాడదాం.***

***మీ వృత్తి గురించి చెప్పండి***

నేను పాలకొల్లు BSNM డిగ్రీ కళాశాల నుండి B. Com. గ్రాడ్యుయేట్ ని. పాలకొల్లు లో వార్తా దిన పత్రిక కు విలేకరి గా 5 సంవత్సరాలు పని చేసిన అనుభవం తో పాలకొలను పేరిట వార్తా పత్రిక గత 22 సంవత్సరాలు గా పాలకొల్లు లో నడుపుతున్నాను. నాటక రంగం అంటే ఇష్టం తో పాలకొల్లు లో పాలకొల్లు కళా పరిషత్ స్థాపించి 16 సంవత్సరాలు జాతీయ స్థాయి నాటికల పోటీలు నిర్వహించాను. పాలకొల్లుతో పాటు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, తూర్పుగోదావరి జిల్లా రామవరం, తోలేరు, నెల్లూరు జిల్లాబుచ్చి రెడ్డి పాలెం వంటి ప్రాంతాల్లో నాటిక పోటీలు నా ఆద్వర్యంలో నిర్వహింపబడుతున్నాయి.

***మీ అవార్డులు ద్వారా మీరు వార్తల్లో నిలిచారు. వాటి గురించి చెప్పండి.***

తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించిన జాతీయ స్థాయి నాటక పోటీ అయిన గరుడ అవార్డులకు నేను జ్యూరీ సభ్యుడిగా పనిచేశాను. అదేవిధంగా, నేను గరుడ అవార్డులను కూడా అందుకున్నాను. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన నంది నాటకోత్సవానికి కూడా నేను మూడుసార్లు న్యాయమూర్తిగా ఎంపికయ్యాను. ఇక్కడ కూడా నేను మూడుసార్లు నంది అవార్డులను అందుకున్నాను, ఇది నిర్దేశించిన గరిష్ట పరిమితి. నాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారం కందుకూరి విశిష్ట పురస్కారం మరియు ఉగాది పురస్కారం లభించాయి.

***మా పాఠకులతో పంచుకోవడానికి ఏవైనా ఇతర విషయాలు ఉంటే.***

రంగస్థల నటుడిగా, చింతామణి నాటకంలో శ్రీహరిగా 200 ప్రదర్శనలు ఇచ్చిన తర్వాత నటుడిగా నాకు పేరు వచ్చింది. రామకృష్ణ పరమహంస నాటకంలో స్వామి వివేకానంద పాత్రను, చిల్లర కొట్టు చిట్టెమ్మ నాటకంలో సీతయ్య పాత్రను పోషించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాను.

తెలుగు నాటక రంగంలో ఒక ముఖ్యమైన వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులు పొందడం జరిగింది. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ తెలుగు విజ్ఞాన సర్వస్వం అనే పుస్తకాన్ని నాటక రంగ రెండు వేలమంది ప్రముఖుల గురించి ప్రచురించడం



జరిగింది. ఆ పుస్తకంలో నాకు ఒక పేజీ కేటాయించి నా బయోడేటా ప్రచురించడం గర్వంగా భావిస్తున్నాను.

***మీ సామాజిక బాధ్యత గురించి మాకు తెలిసింది. దాని గురించి ఏమిటి?***

కరోనా కష్టకాలంలో దాదాపు 100 మంది కళాకారులకు 3 లక్షలకు పైగా దాతలు సహకారంతో ఆర్థిక సహకారం అందించడం జరిగింది. అనేకమంది పేదలకు కళాకారులకు దాతల ద్వారా సేవా సంస్థల ద్వారా ఆర్థిక సహకారం సహకారం అందించడం జరుగుతుంది.

***మన సమాజానికి మీ సందేశం.***

కమ్యూనిటీకి సందేశం: యువకులు బాగా చదువుకొని ఆర్థికంగా పరిపుష్టిత సాధించి గొప్పవారు

| | | |
|---|---|---|
| తండ్రి | : | దివంగత మానాపురం వెంకట నారాయణ. |
| తల్లి | : | అమ్మాజీ. |
| భార్య | : | సత్యవతి |
| కుమారుడు | : | సాయి శ్రీరామ్ |
| కూతురు | : | ప్రశాంతి |
| స్వస్థలం | : | రావివలస, విజయనగరం జిల్లా (ప్రస్తుతం నివాసం: పాలకొల్లు) |

అయి కమ్యూనిటీకి సహాయ సహకారాలు అందించాలి ఆర్థికంగా పరిపుష్టిత సాధిస్తేనే మనం ఉన్నత స్థితికి చేరుకోగలం.

***లేఖ పై మీ వ్యాఖ్యలు చెప్పండి.***

లేఖ మన కుల సభ్యులను ఇతర ప్రాంతాలలో ఉన్నవారిని గుర్తించి, వారి గొప్పతనాన్ని గుర్తించడం ద్వారా అందరికీ పరిచయం చేస్తుంది. ఈ సందర్భంగా లేఖపత్రిక సంపాదక వర్గాన్ని అందరికీ అభినందనలు తెలుపుతూ, ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

సత్యనారాయణ గారు తన విజయానికి తన తల్లి మరియు భార్యకు క్రెడిట్ ఇస్తారు. నాటక కళలలో ఆయన నిజంగా ఒక ఆణిముత్యం. శిష్టకరణం వారు ఆయనను చూసి గర్వపడాలి. ఆయన భవిష్యత్ ప్రయత్నాలన్నింటికీ లేఖ శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

*ముఖాముఖీ: జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

*సంకలనం: మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## ఒకటే కులము ఒకటే బలము

శిష్టకరణంజాతి గీతం పోటీ కొరకు నేనువ్రాసిన ఈపాట భద్రాచలం సినిమాలో ఒకటే జనం ఒకటే మరణం అనే సినిమా బానిలో వ్రాయబడినది.

ఒకటే కులము ఒకటే బలము
ఒకటే మాట ఒకటే బాట
అడుగులోన అడుగు
వేసి నడుచుకుందాం
కులం గొప్పతనము
చాటి చెప్పుకుందాం

కష్టాలనైనా సుఖాలనైనా
కలసే అంతా పంచేసుకుందాం
పేదోళ్లు ఐనా పెద్దోళ్ళు ఐనా
మనమంతాను ఒకటే కులము!!ఒకటే కులము!!

1వ చరణం
కరణాల కులమంటే
రాజైనా జడవాలి
పాలకులు ఎవరైనా
చెప్పింది చేయాలి

గొప్పోళ్ల వంశంలో
మనమంతా పుట్టాము
ఈగొప్పా దేశంలో
మనశక్తి చాటాము

బడులే లేని పల్లెల్లో
గురువై చదువు నేర్పించాం
మనమే బడులు పెట్టించాం

జననాలు ఐనా, మరణాలు ఐనా
కరణాల చేతి కలమే వ్రాయాలి
అన్నా తమ్ముళ్ళ ఆస్తైనగాని
కరణం గారొచ్చి పంచిపెట్టాలి!! ఒకటే కులము!!

2వ చరణం
ఎదురీది నిలుచుంటా
నాజాతి నీతివలె
శంఖాన్ని పూరిస్తా
ఆ అగ్ని జ్వాలవలే
అణువణువూ సోదిస్తా
అన్యాయం ఎదిరిస్తా
నాజాతి రక్షణకై
నాప్రాణం అర్పిస్తా
తాతల, తండ్రుల త్యాగాన్ని
భావితరాలకు అందిస్తా
బాగుపడాలని ఆశిస్తా
*జన్మంటూ వుంటే మళ్ళీ పుట్టాలి
కరణాలఇంట్లో కలమే పట్టాలి
ఈకన్నతల్లి రుణమేతీర్చాలి
పండువెన్నెల్లా వెలిగీపోవాలి!! ఒకటే కులము!!

*- వాడాడ చంద్రశేఖరరావు*
*శ్రీహరిపురం, విశాఖపట్నం*

## 'తరవాణి బువ్వ - మా తాత బువ్వ' పుస్తకం

తరవాణి బువ్వ - మా తాత బువ్వ పుస్తకం తెప్పించుకోవాలనుకునే వారు అమెజాన్ నుంచి తెప్పించుకోగలరు.

తరవాణి చద్దన్నం, లక్ష్మించారు, కలి కుండ, పకాల్ అన్నం, వీటి తయారీ, ఉపయోగాలు నిక్షిప్తం చేసిన బుక్ అమెజాన్ లో, క్యాష్ ఆన్ డెలివరీ ఫెసిలిటీ కూడా ఉంది. రూపాయలు 267/- అవుతుంది. ఆసక్తి గలవారు ఈ తెలుగు మరియు ఇంగ్లీష్ భాషల్లో ఉన్న 100 పేజీల పుస్తకం తెప్పించుకోగలరు. తెలుగు చదవడం రాని వారికోసం ఇంగ్లీష్ లో కూడా ఇవ్వడం జరిగింది. మన పాత సంప్రదాయపు ప్రోబయాటిక్ ఫుడ్ గురించి తెలుసుకోండి. మే 2025 ఎడిషన్ ఈ బుక్ రచయిత సదాశివుని లక్ష్మణ రావు.

తరవాణీ చద్దన్నం ప్రతీరోజూ బ్రేక్ ఫాస్టుగ తినడం వలన కలిగే ఉపయోగాలన్నీ పుస్తకంలో తెలపడం జరిగింది.

తరవాణీబువ్వ

1) బ్రేక్ ఫాస్టు ఫుడ్ లలో ఎంతో విలువైనదైన తరవాణీ చద్దన్నమే అన్నింటికన్నా అత్యంత చౌక అయిన బ్రేక్ ఫాస్టు.

2) కోవిడ్ -19 తీవ్రమైన కరోనాసమయంలో తరవాణీచద్దన్నం తిన్నవారికి మరియు దానితోపాటుగా నువ్వుల తెలకపిండి వడియాలు తిన్నవారికి ఇమ్యూనిటీ ఉండి చాలా మంది కరోనాబారిన పడకుండా తప్పించుకున్నారని గమనించారు కూడా.

3) ఇది అలవాటు చేసుకున్నవారికి ఒబెసిటీ, డయాబెటిస్, హైపెర్టెన్షన్ వచ్చే అవకాశం తక్కువ. మద్యపానం, సిగరెట్ అలవాట్లు దూరం అవుతాయి.

ఇంకా ఎన్నో ఉపయోగాలున్న ఈ తరవాణీ చద్దన్నం గురించి తప్పక తెలుసుకోవలసిన విషయాలు ఈ బుక్ లో పొందుపరచడం జరిగినది.

*- సదాశివుని లక్ష్మణ రావు*

*విశాఖపట్నం.*

*6- 7- 2025*

https://www.amazon.in/dp/B0FDQC54VR?ref=cm_sw_r_ffobk_cso_wa_mwn_dp_QYA849S43BRQ675WMCYY&ref_=cm_sw_r_ffobk_cso_wa_mwn_dp_QYA849S43BRQ675WMCYY&social_share=cm_sw_r_ffobk_cso_wa_mwn_dp_QYA849S43BRQ675WMCYY&bestFormat=true&previewDoh=1&previewDohEventScheduleTesting=C



# ఆలంబన క్షేత్రం

## సింహాచలం గిరిప్రదక్షిణ లో భక్తుల కు సేవలు

1) 9-7-2025 నాడు సింహాచలం గిరి ప్రదక్షిణ లో పాల్గొనక పోయినా సరే, ప్రదక్షిణ చేస్తున్న భక్తులకు వాటర్ పాకెట్స్, బట్టర్ మిల్క్ పాకెట్స్ తదితరాలు అందించి సేవ చేశారు మన శిష్టకరణం బ్యాంకర్స్ శ్రీ అనంతపట్నాయకుని కిషోర్, Retd AGM, SBI మరియు శ్రీమతి సుధా కిశోర్ దంపతులు, శ్రీ పక్కి గౌరీ ప్రసాద్, శ్రీ డబ్బీరు ఈశ్వరప్రసాద్ పట్నాయక్ తదితరులు SBI Pensioners Association తరఫున. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

2) 250 కె జి ల సాంబారు రైస్ పాకెట్స్, 10 కేజీల తీపి బూందీ పాకెట్స్ భక్తులకు పంపిణీ చేసిన మన శిష్టకరణం కుటుంబాలు మరియు శ్రీమతి పట్టపు సంధ్యారాణి వాళ్ళాయన మిత్ర బృందం సభ్యులు. వీరికి అభినందనలు.





## శిష్టకరణ లిఫ్టింగ్ హాండ్స్ 17 ఈవెంట్ చే అనిల్ కు 51,000/- అందచేత



శ్రీ ఉరిటి అనిల్ కుమార్ (రాజాం) కు శిష్టకరణ లిఫ్టింగ్ హాండ్స్ వారి 17 ఈవెంట్ కొరకు సేకరించిన మొత్తం సర్వశ్రీ తాడ్య ప్రసాద్, బగ్గం జోగారావు వాండ్రంగి తిరుమలరావు ఆధ్వర్యంలో 51,000/- అందజేశారు. ఈ కార్యక్రంలో రాజాం శిష్టకరణ సంఘ ప్రతినిధులుగా ఎ. పి. శ్రీను, ఉరిటి రామలింగేశ్వరావు పాల్గొనడం జరిగింది అని గ్రూప్ అడ్మిన్ శ్రీమతి సంజుక్త పట్నాయక్ తెలిపారు.

**Free Medicines by courier for 100 days**

SOLEN PHARMACEUTICALS
*Enriching lives......*

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**

## కుప్పిలి కృష్ణకు పాలకొండ సంఘం సహాయం

పాలకొండ పట్టణానికి చెందిన కుప్పిలి కృష్ణ ఇటీవల తీవ్రమైన ప్రమాదానికి గురై విజయనగరం మహారాజా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతున్నాడు. విషయం తెలుసుకున్న పాలకొండ శిష్టకరణ సంక్షేమ సంఘం సేవకులు ఆదివారం 36వేల నగదును విజయనగరం మహారాజ ఆసుపత్రి కి చేరుకుని కృష్ణ తల్లి అయినా అమ్ములమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం సంఘ సేవకులు పాలవలస రమేష్ కుమార్, సాహిని శ్రీనివాసరావు భాసూరు శివబాల ఎస్కే బుజ్జి, రావుపల్లి నిరోష్, మండాకురిటి కాళీ ప్రసాద్, భాసూరు ప్రసాదు, మున్సిపల్ కౌన్సిలర్ భాసూరు కాంతారావు, అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహాయ సహకారాలు అందించిన ప్రతి శిష్టకరణ బంధువుకు కృతజ్ఞతలు తెలిపారు.









## గుండె వ్యాధి, పక్షవాత బాధితురాలికి మేమున్నాం సేవా సంస్థ సహాయం

కృష్ణాజిల్లా గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామానికి చెందిన చేనేత కార్మికులు, అత్యంత దయనీయస్థితిలో, కడు పేదరికంతో జీవనం సాగిస్తున్న ఉక్కెం వీరయ్య భార్య భ్రమరాంభ, గుండె సంబంధిత మరియు పక్షవాత వ్యాధితో గత ఆరు సం..రాలు నుండి బాధపడుతున్న ఆమెకు ది 06/7/25 న ఆదివారం ఉదయం 11.30 గం..లకు మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆహ్వానితులు, గ్రంథాలయ అధికారి నాగరవి గారి చేతులు మీదుగా మందుల కొరకు 10,000/-లు నగదు మరియు రెండు నెలలకు సరిపడా బియ్యం పచారీ సరుకులు వితరణ వారి నివాసం వద్ద అందించడం జరిగింది.



# ఆలంబన క్షేత్రం

## డా. అరికతోట కనకరాజు విరాళాలు - జూలై-25

1) డా. అరికతోట కనకరాజు మరియు ఉమా శ్రీ కల్యాణ వేంకటేశ్వర (శ్రీదేవి, భూదేవి సమేత) దేవాలయానికి, కలెక్టర్ బంగ్లాను సమీపంలో, కల్యాణ మండప నిర్మాణానికి రూ. 10,000/- దానం చేశారు. ఈ దేవాలయం 2008లో నిర్మించబడింది. ప్రతి రోజు ఉదయం సుప్రభాతం తో పాటు సేవలు నిర్వహించబడుతాయి. భక్తులు పూజ, భజనకు తరచుగా కలసి, ఇతర అవసరమైన ఆలయాలకు కూడా పోతున్నారు. ప్రతి నెల శనివారం నిత్య అన్నప్రసాదం సర్విస్తున్నారు. భక్తులకు మరియు ఇతరులకు ఎంతో సౌకర్యంగా ఉండేందుకు సాదారంగా పల్లె మండపం నిర్మించడం ప్రారంభించారు. నిర్వహణకు కనీసం చెల్లింపు విధించబడుతుంది.





2) ఆత్మీయ సమావేశంలో పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి కలసి దాదాపు 400 మంది సమావేశమయ్యారు. డా. అరికతోట కనకరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలు, 9 వస్తువుల పంపిణీ (దుస్తులు, పుస్తకాలు, బ్యాడ్జి, బూట్లు మొదలగు), మధ్యాహ్న భోజనం, అమ్మకు వందనం కోసం రూ. 13,000 నిక్షేపం వంటి విషయాలను వివరణ చేశారు. ఈ కార్యక్రమ ఖర్చుల కోసం రూ. 5,000 చెల్లించారు. విద్యార్థులు శ్రేష్ఠంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అన్నారు.

3) శ్రీకాకుళంలోని ఖ్యాతి ఫౌండేషన్ పేరుతో నడుస్తున్న వృద్ధాశ్రమానికి ప్రముఖ దాత శ్రీ కనకరాజు స్టీల్ గ్యాస్ స్టవ్ అందించారు. ద్వారకా నగర్ లో ఉన్న ఈ వృధాశ్రం లో 15 మంది వృద్ధుల ఆశ్రయం పొందుతున్నారు. వారికి ఆహారం తయారు చేసేందుకు వినియోగించే స్టవ్ పాడైపోయిందని నిధుల కొరత వల్ల కొత్తది కొనలేక పోతున్నామని సహాయం చేయాలని నిర్వాహకురాలు శ్రావణి చేసిన విజ్ఞప్తి మేరకు మొత్తం 5,000 రూపాయల విలువైన స్టవ్, దానికి సంబంధించిన ఇతర పరికరాలు అందజేశారు.)




## వృద్ధజనాశ్రమం లో ఉచిత వైద్య పరీక్షలు

1-7-2025 నాడు డాక్టర్స్ డే సందర్భంగా శ్రీకాకుళం పట్టణం లోని ప్రశాంతి వృద్ధజనాశ్రమం లోని వాసులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ సంఘం వారు. ఈ కార్యక్రమం లో వండాన సిమ్మన్న, నక్క లక్ష్మీనారాయణ గారు ఇతర సంఘం సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో అతిథి గా ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారు హాజరయ్యారు. వీరికి అభినందనలు.



## కిడ్నీ వ్యాధి బాధితునికి శ్రీకాకుళం సంఘం చే ఆర్థిక సాయం

నరసన్నపేట కు చెందిన శ్రీ రఘుపాత్రుని శేఖర్ అనే కిడ్నీ వ్యాధి బాధితునికి జిల్లా శిష్టకరణ సేవ సంఘం తరపున ఆర్థిక సహాయం గా రూ. 82,000 అందజేశారు. జిల్లా సంఘం అధ్యక్షులు డబ్బీరు శ్రీనివాసరావు (వాసు) ఆధ్వర్యంలో బాధితుడు శేఖర్ భార్య సుజాతకు నగదు చెక్కు ను అందజేశారు. కార్యక్రమం లో జిల్లా సంఘం నేతలు శ్రీ SVD మురళి, శ్రీ RVN శర్మ, శ్రీ బలివాడ శివ ప్రసాద్, శ్రీ నందిగాం కైలాశ్వరరావు, శ్రీ మోహనరావ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలంబన క్షేత్రం

## శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సేవా కార్యక్రమము - 30

రిఫరెన్స్ శ్రీ పాల్తేరు మల్లేశ్వర రావు, విశాఖపట్టణం.

విశాఖపట్టణం, పాత గోపాలపట్నం, కరణాల వీధి వాస్తవ్యురాలు శ్రీమతి పాల్తేరు పద్మజ వయస్సు 52 సంవత్సరాలు, భర్త కీర్తి శేషులు శశిభూషణ రావు. వారు పెళ్లి అయిన 5 సంవత్సరాలకే శ్రీ శశిభూషణ రావు స్వర్గస్థులు కావడం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు. కొంతకాలం వారి స్వగ్రామం కొమరాడ మండలం పాలెం లో ఉండి, బతుకు తెరువుకోసం శ్రీమతి పద్మ విశాఖపట్నం వచ్చి, చిన్న చిన్న పనులు చేసుకుంటూ, పెద్ద అమ్మాయికి పాలిటెక్నిక్ చదివించి, మేనల్లుడితో పెళ్లి చేశారు.

కానీ శ్రీమతి పద్మజ గారి మోకాళ్ళు అరిగిపోయి ఆరోగ్య పరిస్థితి క్షీణించడం వలన, పనిలోనికి వెళ్లలేకపోవడం వలన, చిన్న అమ్మాయి కుటుంబ పరిస్థితి చూసుకోవాల్సి వస్తుంది. చిన్న అమ్మాయిని బి.కాం మొదటి సంవత్సరం వరకే చదివించగలిగారు. తదుపరి చిన్న అమ్మాయి ఒక షాపులో పనిచేస్తూ, నెలకు ₹8,000/_ జీతంతో పని చేస్తుంది. వీరికి నెలకు ₹4,000/_ పెన్షన్ వస్తుంది. కాళ్ళు ఆపరేషన్ చేసుకుంటే, వారికి చిన్న అమ్మాయి సహాయం అవసరం అవుతుంది మరియు చిన్న అమ్మాయి జాబ్ మానిస్తే, ఇల్లు గడవడం కష్టం అవుతుందని ఆపరేషన్ చేయించుకోలేదు.

వీరు పాత గోపాలపట్నం, కరణాలవీధిలో నెలకు ₹2,000/_ అద్దె చెల్లిస్తూ ఒక రేకులకప్పు ఇంటిలో ఉంటున్నారు.

వారి విషయం మన శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటి గ్రూప్ సభ్యులు మన దృష్టికి తీసుకొని రాగా, మన సమన్వయకర్తలు శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు , శ్రీ డొంకాడ నీలకంఠ VSR ప్రసాద పట్నాయక్ మరియు శ్రీ త్రినాథ రావు పట్నాయక్ లు వీరి ఇంటికి వెళ్లి, వారి జీవన స్థితిగతులు తెలుసుకొని వీరికి సహాయం అవసరమని నిర్ధారించారు. శ్రీమతి పద్మజ గారి, వీరి చిన్న అమ్మాయి కుమారి మాధురి గారు షాపులో పనిచేస్తున్న అనుభవం ప్రకారం - వీరిచే - దాతలు ఇచ్చిన నిధులతో - జీవనోపాధి కోసం ఏదయినా చిన్న షాప్ పెట్టించి వారి కుటుంబానికి ఉపాధి కల్పించ వచ్చునని తెలియజేశారు. ఇక శ్రీమతి పద్మజ మాటల్లో, నేను 27 సంవత్సరాలకే భర్తను కోల్పోయి, ఇద్దరు ఆడపిల్లలతో ఇంతవరకూ జీవితం సాగించాను. ఇక మోకాళ్ళు నొప్పులతో ఏమిచేయలేని స్థితిలో ఉన్న నాకు సహాయం చేయడానికి ఆ భగవంతుడు మీకు పంపాడు.

కావున, మనమంతా తలో చెయ్యి వేసి, సహాయం చేసినట్లయితే వీరి జీవన విధానం మెరుగు పరిచే వాళ్ళం అవుతాం. ప్రతి బంధువు ఈ సహాయ కార్యక్రమం లో భాగస్వామ్యం అవుతారని ఆశిస్తున్నాము.

సహాయం చేసే వారు మన సంస్థ కోసం ప్రత్యేకంగా కేటాయించబడిన శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ మొబైల్ నెంబరు: 90630 29716 కు ఫోన్ పే ద్వారా గానీ లేదా దిగువన ఇవ్వబడ్డ బ్యాంక్ అకౌంట్ నెంబరు కు తమ చేయూత మొత్తాన్ని ట్రాన్స్ఫర్ చేయ వచ్చును.

బ్యాంక్ అకౌంట్: శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ; బ్యాంక్ పేరు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా; అకౌంట్ నెంబరు: 018512010001226; అకౌంట్ టైప్: సేవింగ్స్; బ్రాంచ్: అక్కయ్యపాలెం, విశాఖపట్నం; IFSC: UBIN0801852.

నమస్కారములతో సమన్వయకర్తలు.

## శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వైద్య అత్యవసర 9 సహాయం ముగింపు



విశాఖ జిల్లా చిన ముషిడివాడ వాస్తవ్యులు శ్రీమతి ఉరిటి పుష్ప గారు, వయస్సు 43, భర్త పేరు లేటు ఉరిటి శ్రీనివాసరావు గారు. శ్రీమతి ఉరిటి పుష్పగారు వెన్నుపూస, కిడ్నీ మరియు షుగర్ వ్యాధులతో బాధపడుతున్నందున, శ్రీ కప్పిలి కృష్ణ మూర్తి రిఫరెన్స్ ద్వారా శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ కి ఏప్రియల్ 2025 నెలలో వచ్చిన విన్నపం ద్వారా మెడికల్ ఎమర్జెన్సీ ఈవెంట్ 9 ప్రకారం 3 నెలలకు 5,000 చొప్పున మెడిసిన్ నిమిత్తం చేయూత ఇచ్చుటకు నిర్ణయించిన సంగతి విదితమే.

ఇందు నిమిత్తం తేదీ 06-04-2025 న చెక్ నెంబర్ 023002/06.04.2025 న మొదటి విడత 5,000 మరియు తేదీ 18.05.25 న చెక్ నెంబర్ 023006/18.05.2025 న రెండవ విడత 5,000 బంధువుల సమక్షంలో అందించిన విషయం తెలిసిందే.

మూడవ విడత 14.07.2025 న శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ బృందం శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు (కొమ్మాది), శ్రీ డొంకాడ నీలకంఠా ప్రసాద్ (పాత గాజువాక), శ్రీ డొంకాడ త్రినాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో చెక్ నెంబర్ 022972/14.07.2025 ను శ్రీమతి ఉరిటి పుష్ప గకి అందించడం జరిగింది.

ఇంతటితో ఈ వైద్య అత్యవసర 9 సహాయం ముగించడం అయ్యింది.

ధన్యవాదాలతో

## శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ - అత్యవసర సేవా కార్యక్రమం 15



శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ వప్పంగి రవి కుమార్ గారు, 67 సంవత్సరాలు, శ్రీకాకుళం లో కేబుల్ ఆపరేటర్ గా పనిచేస్తూ ఉన్నారు, ఈయన కుమార్తె శ్రీమతి దేవి ప్రియ గారు, వయస్సు 28, ఈమెకు ఒక పాప, అనుకోకుండా పోస్ట్ ఆపరేషన్ తరువాత ఈమె అపస్మారక స్థితిలోనికి వెళ్ళిపోవడం జరిగింది, ఈమెకు ప్రస్తుతం సివియర్ బ్రెయిన్ డ్యామేజ్ కారణంగా ఈమెకు ట్రీట్మెంట్ జరుగుతుంది, కావున మన అత్యవసర సేవా కార్యక్రమం 15 లో భాగంగా శ్రీమతి దేవి ప్రియ ఆరోగ్యం కుదుట పడేవరకు, నెలకు 5 వేలు చొప్పున ఇచ్చుటకు శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ కమిటీ నిర్ణయించిన మేరకు, తేదీ 27-07-2025 న అనగా ఆదివారం మన శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సమన్వయ కర్తలు శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు గారు (కొమ్మాది నుండి), శ్రీ బెహరా మోహన్ రాజు గారు (విశాఖ పట్టణం నుండి), శ్రీమతి జి.భవాని గారు (శ్రీకాకుళం నుండి) మరియు శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ రెగ్యులర్ నిస్వార్ధ సేవామూర్తులు శ్రీ జి. దేవి కృపాల్ గారు (శ్రీకాకుళం), శ్రీ సతుజోడ రమేష్ గారు (శ్రీకాకుళం) తదితరుల సమక్షంలో శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటి చెక్ నెంబర్. 022974/27.07.2025 ను 5 వేలు రూపాయలు తో పాటు వీరికి ప్రత్యేకంగా సహాయం చెయ్యమని శ్రీమతి బలివాడ సుజాత గారు 500/- మరియు శ్రీమతి జి. లక్ష్మీ గారు 1001/- తో కలిపి మొత్తం 6501/- ను శ్రీ వప్పంగి రవి కుమార్ గారికి అందించడం జరిగింది.

నిస్వార్ధంగా నెలకు 100/- మెడికల్ ఎమర్జెన్సీ కు ప్రత్యేకంగా మన బంధువుల్లో అత్యవసర వైద్య సేవలకు ఉపయోగపడేలా చేయూత అందిస్తున్న దాతలందరికీ ఆ పరమేశ్వరుని కృపా కటాక్షాలు కలగాలని కోరుకుంటూ.

- సమన్వయ కర్తలు
శిష్ట హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## గ్రామదేవత కు సారె మరియు పోతురాజు వారికి పట్టువస్త్రాలు సమర్పణ

పెడన శిష్టకరణం సంఘం మరియు మహిళా విభాగం, పెడన గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారికి ఆషాఢమాస సారె మరియు శిష్టకరణ వంశీకుల పోతురాజు వారికి పట్టువస్త్రాలు సమర్పణ.

కృష్ణాజిల్లా పెడన పట్టణం ది 20 /07/25 న ఆదివారం ఉదయం 10 గంటలకు పెడన గ్రామంలోని శిష్టకరణం మహిళా విభాగం ఆధ్వర్యంలో గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ పైడమ్మ తల్లి అమ్మవారికి సోదరులు గ్రామ పాలకులు పోతురాజు వార్లని, మా ఇలవేల్పుగా భావించి కుటుంబ సౌభాగ్యం మరియు గ్రామం మేలు కోరకు ఆషాఢమాసం సందర్భంగా పసుపు కుంకుమ మరియు చలివిడి పానకంతో పాటు ఇతర స్వీట్లు, పండ్లతో సారె సమర్పణ చేసినారు. మహిళ బంధువులు వీణం నాంచార మణి మాట్లాడుతూ పెడన గ్రామం లోని కుటుంబాలు నిత్యం పాడి పంటలతో, నిండు సౌభాగ్యంతో అన్ని రంగాలలో సుభిక్షంగా ఉండాలని, విశేష మహిమలతో అమ్మవారు ఎల్లవేళల ఆపదల నుండి మమ్మల్ని, ప్రజలను కాపాడుతుండాలని అమ్మదయతో పాటు, సోదరులు పోతురాజు తోడుంటే అన్ని ఉన్నట్టే అనే విధంగా ఆశీర్వాదం కోరటం జరిగింది అనంతరం పోతురాజు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ చేసి పులిహోర, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా శివాలయం వీధి లోని చిన్న పైడమ్మ దేవాలయం వద్ద సహపంక్తి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ వీణం పెడన పట్టణ పూర్వపు అధ్యక్షులు వీణం శ్రీనివాసరావు ,పెద్దలు వీణం వెంకటస్వామి, పట్టణ కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు,లక్ష్మణరావు, గుడివాడ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ బండారులంక వెంకటేష్ ఎండీ, వీణం వెంకటేశ్వరావు వెంకన్న, వెంకటేశ్వర రావు మెంబర్, ప్రసాద రావు, వీరస్వామి (బుజ్జి), నాగేశ్వరరావు ఆటో, నూక రాజు, అయ్యప్ప, టైలర్ నాగేశ్వరరావు, సుబ్రమణ్యం, నరసింహ రావు, బండారు లంక రవి కుమార్, అయ్యప్ప, వెంకటేష్, దుర్గాప్రసాద్ మరియు తుమ్మల పాలెం, పొట్లపాలెం కుల బంధువులు మరియు స్థానికుల కుటుంబ సభ్యులు, మిత్రులు, పాల్గొని కార్య క్రమాన్ని జయప్రదం చేసినారు.



## రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

**గౌరవ అధ్యక్షులు:**

1) పక్కి అప్పలదాస్ గారు

2) బలివాడ వెంకట సూర్యనారాయణ గారు

3) వాండ్రంగి నాగభూషణరావు గారు

4) బలివాడ. శ్రీనువాసరావు గారు

**గౌరవ సలహాదారులు:**

1) ఆగూరు రామారావు గారు

2) వంతరాం కోటేశ్వరరావు గారు

3) భానూరు శంకరరావు గారు

4) రఘుపాత్రుని ఈశ్వర చంద్ర జయదేవ్ గారు

5) ఉరిటి వాసుదేవరావు గారు

6) పక్కి నరసింహ మూర్తి గారు

**అధ్యక్షులు:**

పక్కి వాసు

**ఉపాధ్యక్షులు:**

1) కళ్ళేపల్లి శ్రీనివాసరావు

2) వప్పంగి నాగేంద్రరావు.

3) ఉరిటి జాగదీశ్వరరావు.

4) ఉరిటి. జగదీష్ కుమార్

**ప్రధాన కాకదర్శి:**

కుప్పిలి సాయి రమేష్

**కోశాధికారి:**

బలివాడ నాగేశ్వరరావు

**సహాయ కార్యదర్శులు:**

1) అనంతపట్నాయకుని శ్రీనివాసరావు

2) కొండవలస - మధుసూధనరావు

3) భానూరు సురేష్ కుమార్

4) ఉరిటి రజనీకాంత్

**న్యాయ సలహాదారులు:**

1) అల్లెన సత్యనారాయణ

2) కరకవలస. కొండలరావు.

3) డబ్బీరు గిరిజ ప్రసాద్

4) పక్కి రమేష్ పట్నాయక్

**ఆడిట్ కమిటీ:**

1) బలివాడ దుర్గాప్రసాదరావు

2) కూరాడ శివప్రసాద్

3) కల్లేపల్లి రవికుమార్

**కార్యవర్గ సభ్యులు:**

1) బలివాడ. కృష్ణమూర్తి

2) కుప్పిలి. చంద్రశేఖర్

3). బానూరు. నారాయణరావు

4) కొట్టు శంకర రావు

5) ఉరిటి శశి భూషణరావు (పాలఖండ్యం)

6) పరశురాంపురం దుర్గారావు.

7) వాండ్రంగి రామ్ జీ

8) కుదమ తిరుమలరావు

**అమృతకలశం కమిటీ:**

1) పక్కి నాగేంద్రరావు(కన్వీనర్)

2) అమిటి శ్రీరాములు (కో కన్వీనర్)

## శ్రీకాకుళం జిల్లా సంఘం మీటింగ్





శ్రీకూర్మం గ్రామంలో, శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం మీటింగ్ సందర్భంగా, జిల్లాలో అన్ని మండలాల్లోనూ శిష్టకరణ సంఘాలను ఏర్పాటు చేసి జిల్లా సంఘాన్ని మరింతబలోపేతం చేస్తున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు (వాసు) తెలిపారు. 13/7 /25 శ్రీకూర్మం జంక్షన్లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయనమాట్లాడారు. ఇప్పటికే చాలా మండలాల్లో కొత్తకార్యవర్గాలకు ఎన్నికలు నిర్వహించామని, త్వరలోమిగిలిన మండలాల్లో ఎన్నికలు జరిపిస్తామన్నారు.

జిల్లాలోనే ఆదర్శవంతంగా గార మండల శిష్టకరణ సంఘం సేవలందిస్తుందని కొనియాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సదాశివుని కృష్ణ మాట్లాడుతూ సంఘంలో సేవ చేసే వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో గార మండల తహశీల్దార్ శ్రీ మునగవలస చక్రవర్తి, జిల్లా సంఘ గౌరవాధ్యక్షుడు శ్రీ బలివాడ మల్లేశ్వరరావు, కోశాధికారి బలివాడ శివ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సర్వ శ్రీ శ్రీనివాసరావుప్రసాద్, ముఖ్య నాయకులు ఆర్వీఎస్ శర్మ, గజరావు వెంకట మురళీకృష్ణ, న్యాయ సలహాదారుడు నౌపడ విజయ్ కుమార్, కరకవలస సౌజన్య పట్నాయక్, గార మండల సంఘ అధ్యక్షకార్యదర్శులు శాలిహుండం రామకృష్ణ, కేవీఎస్ఆర్ పట్నాయక్, కోశాధికారి దానుమహంతి వెంకటరావు, మాజీ ఎంపీటీసీ చంద్రమహంతి శ్రీదేవిముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

## సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

# గరివిడి, గుర్ల మరియు మెరక ముడిదాం మండలం శిష్టకరణ కుల బంధువులకు విజ్ఞప్తి మరియు ఆహ్వానం

తేదీ. 03.08.2025 ఆదివారం శిష్ట కరణ సంఘ భవనం గరివిడి లో మధ్యాహ్నం 2 గంటలకు జరుగు గరివిడి, గుర్ల మరియు మెరకముడిదాం మండలంల శిష్టకరణ కుల బంధువుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. సమావేశంనకు జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూడా హాజరవుతున్నారు కావున శిష్టకరణ బంధువులు అందరూ తప్పక హాజరు కావాల్సిందిగా కోరడమైనది.

మరియు 2025 సంవత్సరం లో గరివిడి శిష్టకరణ శాఖ (గరివిడి, గుర్ల మెరకముడిదాం) నుండి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన ప్రతిభా పురస్కారములు ఇవ్వబడును కావున వారి వివరాలు, (మార్కులు జాబితా, ఫోటో, తలిదండ్రులు వివరాలు, నివాసం) తేదీ 25.07. 2025 సాయంత్రంలోగా క్రింది నెంబర్లను సంప్రదించి తెలియజేయాల్సినదిగా కోరుచున్నాము.

వాండ్రంగి వెంకటేష్ 9441305949

ఆర్ శ్రీనివాసరావు 9705054557

గండ్రేటి వెంకట రమణ 77949 08580 నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపగలరు.

మరియు జిల్లా శిష్టకరణ సంఘం సహకారంతో వివాహ పరిచయ వేదిక (తేదీ.03.08.25 మధ్యాహ్నం 2 గంటలకు) జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బగ్గాం రామజోగారావు గారి నిర్వహణలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వివాహం కావలసిన వధువు, వరుడు వివరాలను సేకరించబడును. కావున అందరూ తప్పక హాజరు కావాలని కోరడమైనది.

- గరివిడి శిష్ట కరణ సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా

**VIZIANAGARAM (Garividi) SISTAKARANA MATRIMONY FORMAT**

(To be submitted during the event on 03.08.2025)

| | |
|---|---|
| Name: | Education: |
| Surname: | Job: |
| Male / Female: | Salary: |
| Gothram: | Place of Work: |
| Date of Birth: | Father's Name: |
| Time of Birth: | Father's Job: |
| Place of Birth: | Place: |
| Star/Padam: | Mother's Parents' Surname: |
| Height: | Contact Person / Number: |

# శ్రీ మణిపాత్రుని కి ఆలయం వారిచే సన్మానం

అరసవిల్లిలో వెలసియున్న శ్రీ రమ్య తిరుమల ఆలయంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, తబలా కళాకారులు, ఆధ్యాత్మిక చిత్రకారులు శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు గారికి, ఆలయ ధర్మకర్త తిరుమల చార్యులు ఘనంగా సన్మానించారు.

ఆలయంలో జరిగిన భక్తి సంగీత విభావరి లో ఘనంగా తబలా లైవ్ విన్యాసం చేసినందుకు సన్మానించారు. ఈ సందర్భంగా మణిపాత్రుని నాగేశ్వరావు గారు మాట్లాడుతూ స్వామి సన్నిధిలో తనకు సన్మానం దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఇది తనకు 972 వ సన్మానం అని అన్నారు. పలువురు కళాకారులు భక్తులు పాల్గొన్నారు.



# సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్-వివాహ పరిచయ వేదిక నాడు ఏం జరుగుతుంది

ఉదయం పది గంటలకు జ్యోతి ప్రజ్వలనం తర్వాత హాలులో ఆశీనులై ఉన్న తల్లిదండ్రులు సమక్షంలో అప్పటికే సేకరించిన వధూవరుల వివరాలతో వరుస క్రమంలో ఒక్కొక్క తల్లితండ్రులను (వస్తే వధూవరులను కూడా) వేదికపైకి పిలిచి వారి వివరాలను క్లుప్తంగా వివరిస్తూ పరిచయం చేయడం జరుగుతుంది.

హాజరైన తల్లిదండ్రులు ఒక నోట్ బుక్ పెన్ తెచ్చుకొని పరిచయం చేస్తున్న వధూవరులలో తమకి సరిపడిన సంబంధాలను నోట్ చేసుకుంటారు.

శ్రావణ మాసం అందునా పెళ్ళిళ్ళ సీజన్ కాబట్టి నచ్చిన సంబంధం అనిపించిన తల్లిదండ్రులు అక్కడే ఉంటారు కాబట్టి నేరుగా మాట్లాడుకునే వీలు ఉంటుంది.

గతంలో ఇదే వేదిక పై అదేరోజున అత్యధికంగా పదిహేడు సంబంధాలు కుదిరిన రికార్డు ఉంది.


తల్లితండ్రులు ఓపికగా ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకూ ఉండగలిగేవారు మంచి ఫలితాలతో వెళతారు.

కార్యక్రమం చివరలో ఈ వివాహ పరిచయవేదిక కు వచ్చిన వివరాలను ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరించి హాజరైన అందరి తల్లిదండ్రులు కు ఉచితంగా అందించడం జరుగుతుంది.

వివాహ పరిచయ వేదిక రోజున అందిన వివరాలు ఏవైనా ఉంటే వాటిని పుస్తకంలో ప్రచురించిన వివరాలకు అదనంగా జోడించి పీడీఎఫ్ విడుదలచేయడం జరుగుతుంది.

అన్నిటికన్నా అతి ముఖ్యమైన విషయం లంచ్ బ్రేక్ ఉండదు. హాలులోనే ఏర్పాటు చేయబడతాయి కాబట్టి ఇద్దరు వస్తే మంచిది.

మధ్యవర్తులు లేకుండా నేరుగా తల్లితండ్రులే స్వయంగా కలుసుకొని సంబంధాలను చూసుకోవడానికి ఎన్నో వ్యయప్రయాసలతో కార్యవర్గాలు ఎంతో శ్రమ తీసుకొని అతి తక్కువ (వేళ్ళమీద లెక్కించగలిగే) సంఘాలు మాత్రమే నిర్వహిస్తున్న ఇటువంటి బృహత్తర కార్యక్రమాలను గుర్తించి ఆదరించాల్సిన అవసరం మన బంధువులు అందరికీ ఉంది.




ఆగస్టు నెల 10 వ తేదీ ఉ.గం. 10.00 ల నుండి సా.గం. 4.00 ల వరకు, విశాఖపట్నం ఇసుకతోట జంక్షన్ నుండి శివాజీ పార్క్ కి వెళ్ళే డబుల్ రోడ్డులో ఆంధ్ర యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఉన్న సవేరా ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నారు

- గొడబ గౌరీ ప్రభాకర్ దాస్

అధ్యక్షులు, సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## కాకినాడ సంఘం కార్యవర్గ సమావేశం

అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహణకు ప్రతిపాదన. తేదీ: 06/07/25 (ఆదివారం), సాయంత్రం 4 గంటలకు మా అధ్యక్షుల నివాసంలో నిర్వహించబడుతుంది.

విషయాలు:

1. మరణించిన కుటుంబాలకు సంతాపం తెలియజేయడం.

2. గత సాధారణ సభలో ఆమోదించిన తీర్మానాల చదవడం.

3. కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శులు లేదా కార్యవర్గం ద్వారా నిర్ణయించబడే బృందాలచే కాకినాడ జిల్లా సభ్యుల కుటుంబ వివరాల సేకరణకు అవసరమైన రసీదు పుస్తకాలు, వౌచర్లు, ఫారాల ముద్రణ.

4. కార్తీక వనభోజనాలు ఘనంగా నిర్వహించేందుకు సభ్యుల నుండి సభ్యత్వ ఫీజులు, విరాళాల సేకరణపై సూచనలు.



5. కార్తీక సమారాధన కార్యక్రమాల కోసం (విద్యార్థులకు ప్రోత్సాహకాలు, బహుమతులు వంటివి ఇవ్వడం మొదలైనవి) విరాళాల సేకరణ.

6. యువత మరియు మహిళా విభాగాల ఏర్పాటు.

7. మన శిష్టకరణం వాణి ప్రారంభించాలనే ప్రతిపాదన.

8. సభలో పాల్గొనిన సభ్యులచే అనుమతి మేరకు సూచించబడే ఇతర విషయాలు.

శుభాకాంక్షలతో,

రాజశేఖర్, కార్యదర్శి.

## అనకాపల్లి సంఘం 55వ వార్షికోత్సవము, మరియు నూతన కార్యవర్గము ఎన్నిక

తేదీ 20/07/2025 ఆదివారం అనకాపల్లి శిష్ట కరణ సంఘం 55వ వార్షికోత్సవము మరియు సర్వసభ్య సమావేశం అంగరంగ వైభవంగా అనకాపల్లి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ లో జరిగినవి. తదనంతరం 2025 – 2027 సంవత్సరకాలానికి కార్యవర్గ ఎన్నికలు ప్రముఖ న్యాయవాది శ్రీ పోలాకి శ్రీనివాస పట్నాయక్ గారు ఎలక్షన్ ఆఫీసర్ గా ఆయన పర్యవేక్షణలో ఈ క్రింది నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగినది.

- గౌరవ అధ్యక్షులుగా శ్రీ శేఖరమంత్రి వి.ఎన్. పట్నాయక్ (బుజ్జి),
- అధ్యక్షులు గా శ్రీ పక్కి రమేష్,
- ఉపాధ్యక్షులు గా 1) శ్రీమతి పోలాకి సునీత 2) శ్రీమతిజగ్గుమంత్రి రామదేవి 3) శ్రీ రాజమహంతి రాంబాబు 4) శ్రీ కంఠిమహంతి లక్ష్మణరావు 5) శ్రీ గొడబ తారక రామారావు



- ప్రధాన కార్యదర్శిగా శ్రీ డబ్బీరు విష్ణుమూర్తి
- సహాయ కార్యదర్శులు గా 1) శ్రీ సదాశివుని మన్మథరావు 2) శ్రీ బొండెల మహేంద్ర పట్నాయక్ 3) శ్రీ నాగుమంత్రి శ్రీనివాసరావు4) శ్రీ రొంపల్లి కిరణ్ (మీడియా కోఆర్డినేటర్ గా కూడా) 5) శ్రీ శేఖరమంత్రి పాండురంగ 6)శ్రీ శేఖరమంత్రి శంకరరావు
- ట్రెజరర్ గా శ్రీ డబ్బీరు శేషు మల్లేశ్వరరావు

## BC కమిషన్ నుండి BC-D సర్టిఫికెట్ అప్రూవల్ లెటర్

ఆంధ్రా రాష్ట్ర లో ఉన్న మన శిష్టకరణాలు BC-D సర్టిఫికెట్ కొరకు చేసిన అభ్యర్థనలు చాలా వరకు తిరస్కరించటం జరుగుతున్న తరుణంలో, మన కుల బంధువులు పలువురు శ్రీ అక్కుమహంతి రాజ దృష్టి కి తీసుకురావటం జరిగింది. రాజా BC కమిషన్ ఛైర్ పర్సన్ ను సంప్రదించి మన శిష్టకరణ బంధువులకు గాను రాష్ట్రం లో ఉన్న 26 జిల్లాలలో BC-D సర్టిఫికెట్ కొరకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా BC కమిషన్ నుండి నేరుగా ఒక అప్రూవల్ లెటర్ ఇచ్చేటట్టు కృషి చేసినారు.

ఈ ఆర్డర్ కాపీ రాష్ట్రం లో ఉన్న 679 మండలాలలో ఉన్న MRO కార్యాలయాలకు BC కమిషన్ నుంచి పంపించటం జరిగింది.

ఎవరైనా BC-D సర్టిఫికెట్ కొరకు అభ్యర్థన చేసినచో, అభ్యర్థన తో పాటుగా BC కమిషన్ నుంచి వచ్చిన ఈ లెటర్ ను జోడించినచో ఎటువంటి తిరస్కరణ జరగకుండా మనం BC-D సర్టిఫికెట్ ను పొందగలము అని తెలియ పరిచారు.

ఈ యొక్క సదుపాయం ను మన శిష్ట కరణ బంధువులు అందరూ ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాము.



GOVERNMENT OF ANDHRA PRADESH
ANDHRA PRADESH STATE COMMISSION FOR BACKWARD CLASSES

From
The Member Secretary,
A.P. State Commission for BCs,
Vijayawada.

To
Sri Akkumahanthi Raja,
State Convener,
M.I.G-170, A.P.H.B Colony,
Machilipatnam-521001,
Krishna District,
Andhra Pradesh.

Rc.No.APSCBC/C/356/2020.Dt.31.05.2023

Sir,

SUB : APSCBC, Vijayawada - To give direction to caste issuing authorities of 26 Districts for issuance of Sishtakarnam Caste certificates - Request - Regarding.

REF : Representation of Akkumahanthi Nageswrarao (Raja), President, State B.C. Sistakarna Sadhikara Samithi, Andhra Pradesh, Dated: 05.12.2022.

●●●

